క్లుప్తంగా

ఘనంగా దేవర



ప్రత్యేక అలంకరణలో మారెమ్మ, దుర్గాదేవి, గజ్జలమ్మ, సుంకులమ్మవ్వ

ఆదోనిఅర్బన్: పట్టణంలోని హరిజన అరళ య్య వీధిలో మంగళవారం మారెమ్మవ్వ, దుర్గా దేవి, గజ్జలమ్మవ్వ, సుంకులమ్మవ్వ దేవతల వీధి దేవర ఘనంగా ప్రారంభమైంది. వీధిపె ద్దల సమక్షంలో వేకువజాము నుంచి అమ్మవా ర్లకు ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు కుం భాలు మోసుకెళ్లి అమ్మవార్లకు నైవేద్యం సమరి ్పంచి మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం అన్నదానం జరిగింది. బుధవారం మేటి కుం భాలు, వీధి కుంభాలు, పూజా కార్యక్రమాలు జరుగుతాయని వీధి పెద్దలు తెలిపారు.

కర్ణాటక మద్యం స్వాధీనం



స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లతో కోసిగి సెబ్ పోలీసులు

కోసిగి: మండల పరిధిలో తుంబిగనూరు గ్రామ శివారులో కోసిగి సెబ్ సీఐ మహబూబ్ బాషా, ఎస్ఐ రవికుమార్ ఆధ్వర్యంలో మంగ ళవారం వాహన తనిఖీలు చేపట్టి కర్ణాటక ప్రాం తానికి చెందిన రామలింగ బైక్‌పై 10 బాక్స్‌లలో 960 మద్యం టెట్రా ప్యాకెట్లను తీసుకొస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని బైక్‌ను సీజ్ చేశారు. నిందితుడిని రిమాండ్‌కు పంపారు. ఎవరైనా అక్రమంగా మద్యం, నిషేధిత సామగ్రి తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీల్లో సెబ్ పోలీసులు రాముడు, కె.నాగరాజు, ఎస్ నాగరాజు, మధు, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ



కారు డిక్కీలోని వస్తువులను తనిఖీ చేస్తున్న సీఐ, ఎస్ఐ

ఆదోనిరూరల్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నట్లు రూరల్ సీఐ నిరంజన్‌రెడ్డి, పెద్దతుంబళం ఎస్ఐ పీరయ్య తెలిపారు. ఈ మేరకు మంగళ వారం సాయంత్రం మండలంలోని కోసిగి క్రాస్ రోడ్డు, ఆదోని–రాయచూరు రహ దారుల్లో వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనాల్లో అక్రమంగా నగదు, మద్యం, ఆయుధాలు లాంటివి తరలిస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరిం చారు. రూ.50 వేలకు మించి నగదును తీసుకె ళ్లరాదని, ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడే ప్రతిఒక్కరూ నడుచుకోవాలని ప్రజ లకు సీఐ సూచించారు. ఎప్పటికప్పుడు వాహ నాల తనిఖీ చేపడతామన్నారు. తనిఖీలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



మృతుడి భార్య నాగవేణికి ఆర్థిక సాయం అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కోసిగి: స్థానిక సిద్దప్పపాలెంలోని 9వ వార్డులో నివాసం ఉంటున్న ఈడిగ హనుమంతు (65) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. ఆ కుటుంబం నిరుపేదలు కావడంతో గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు ఎమ్మెల్యే వై.బాలనా గిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ పి.ము రళీమోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వారు సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే తరఫున అంత్యక్రియల నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. నగదును గ్రామ వైఎ స్సార్‌సీపీ నాయకులు కొరివి నాగరాజు, గానిగ వీరస్వామి, ప్రవీణ్‌కుమార్ చేతుల మీదుగా మృతుడి భార్య ఈడిగ నాగవేణికి అందజే శారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

బైక్ ఢీకొని వృద్ధుడి మృతి

ఎమ్మిగనూరురూరల్: పట్టణంలోని ఆదోని రోడ్డు ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ముందు మం గళవారం సాయంత్రం రోడ్డు దాటుతుండగా బైక్ ఢీకొట్టడంతో బోయ తిక్కయ్య (61) మృ తి చెందాడు. వివరాలు.. గుడేకల్‌కు చెందిన బోయ తిక్కయ్య కొన్ని సంవత్సరాల క్రితం ఎమ్మిగనూరుకు వలస వచ్చి సాయిబాబా దేవాలయం ఎదురుగా ఉండే వీధిలో నివా సముంటున్నారు. సాయంత్రం రోడ్డు దాటి వచ్చి టీస్టాల్ వద్ద టీ తాగి తిరిగి ఇంటికి వెళ్తుం డగా ఆదోనివైపు నుంచి వస్తున్న బైక్ ఢీకొట్ట డంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. గాయ పడ్డ వ్యక్తిని చికిత్స కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ తిక్కయ్య మృ తి చెందాడు. మృతుడికి భార్య ఈరమ్మ, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ప్రమాదానికి కారణమైన వ్యక్తి బైక్ వదలి పరారయ్యాడు. మృతుడి కుమారుడు నాగరాజు ఇచ్చిన ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసకొని విచారణ చేస్తున్నట్లు ట్రాఫిక్ పోలీసులు చెప్పారు.

జోరుగా జీరో వ్యాపారం

- కమీషన్ ఏజెంట్లు, వేమన్లు, సెక్యూరిటీ గార్డుల కనుసన్నల్లోనే వ్యాపారం
- ఒక సంచి బయటకు (జీరో) వెళ్లేందుకు రూ.5 నుంచి రూ.10 వరకు వసూలు
- వ్యాపారుల నుంచి సంచికి రూ.1.80 వసూలు చేస్తున్న వేమన్లు
- వంద సంచుల దిగుబడి తెస్తే 15 మాత్రమే ఆన్‌లైన్, మిగతాదంతా జీరో
- పట్టించుకోని యార్డు అధికారులు
- ప్రభుత్వ ఆధాయానికి భారీగా గండి

ఆదోనిఅర్బన్: ఆదోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో వేరుశనగ విక్రయాల్లో జీరో వ్యాపారం జోరుగా సాగు తుంది. వేమన్ల సహకారంతో కమీషన్ ఏజెంట్లు, సెక్యూరిటీ గార్డుల సహకారంతో వ్యాపారులు జీరో వ్యాపారం చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు.

రెండో ముంబైగా పేరుగాంచిన ఆదోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో 356 కమీషన్ ఏజెంట్ల లైసెన్స్‌డ్ దుకాణాలు ఉన్నాయి. ఏటా ఆగస్టు నుంచి నవంబర్ వరకు ఒక సీజన్, జనవరి నుంచి మార్చి వరకు భారీ స్థాయిలో వేరుశనగ దిగుబడుల క్రయవిక్రయాలు జరు గుతాయి. రోజూ 7 వేల నుంచి 10 వేల సంచుల వరకు దిగుబడులను రైతులు యార్డుకు తీసుకొస్తు న్నారు. అందులో బిల్లింగ్ మాత్రం 60 శాతం జరుగు తోంది. 40 శాతం జీరోలో తరలిస్తున్నట్లు సమాచారం.

వేమన్‌ల సహకారంతో ఇలా..

ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో 40 మంది వేమన్‌లు ఉన్నారు. వీరు రోజూ కమీషన్ ఏజెంట్ దుకాణం వద్దకు వెళ్లి ఎన్ని సంచుల దిగుబడులు వచ్చాయో తెలుసుకుని వివరాలు ఎంట్రీ చేస్తారు. అలాగే కాటా సమయంలో మోసం జరగకుండా చూడా ల్సిన పని వీరిది. ఇదిలాఉండగా కమీషన్ ఏజెంట్ దుకాణానికి రైతు 100 సంచుల వేరుశనగ తీసుకొస్తే కేవలం 10 నుంచి 15 సంచులు మాత్రమే నమోదు చేయిస్తున్నారు. మిగతావి జీరో అని మాట్లాడుకుం టారు. ఇలా ఎన్ని లాట్లు వచ్చినా ఇంతే. టెండర్‌లో 10 నుంచి 15 సంచులు చూపించి వ్యాపారులకు 85 సం చులు జీరో అని చెబుతారు. వారికి కావాల్సిన ధర వారు వేసుకుంటారు. కాటా అనంతరం ఆన్‌లైన్‌లో నమోదు చేయించిన సంచులకు మాత్రమే టెండర్ జాబితాలో ఎక్కువ ధర కోట్ చేసిన వ్యాపారికి బిల్లు వేస్తారు. మిగిలిన 85 సంచుల దిగుబడులు ఆ వ్యాపా రికి జీరోలో పంపిస్తారు.

సెక్యూరిటీ సహకారంతో ఇలా....

యార్డులో 75 మంది సెక్యూరిటీ గార్డులు ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్నారు. సూపర్‌వైజర్లు వీరిలో కొంద రికి గేటు వద్ద విధులు కేటాయించి జీరో వ్యాపారం చేయిస్తున్నట్లు సమాచారం. కాటా అయిపోయిన తర్వాత వ్యాపారులు వేరుశనగ దిగుబడులను వాహ నాలు, ఎద్దులబండ్ల ద్వారా ఫ్యాక్టరీలకు తరలిస్తారు. యార్డు గేటు దాటి తీసుకెళ్లేందుకు గేట్ పాస్ ఇస్తారు. జీరోలో ఎత్తిన దిగుబడులను, బిల్లులో వేసిన దిగుబ డులను గేట్‌పాస్ రాసి దాని వెనకభాగాన బిల్లింగ్ ఎంత, జీరో ఎంత రాసి పంపిస్తారు. గేటు వద్ద ఉన్న సెక్యూరిటీ గార్డు బిల్లు ఉన్న దానిని మాత్రమే ఎంట్రీ బుక్‌లో నమోదు చేసుకుంటారు. పనంతా అయిపో యిన తర్వాత వ్యాపారిని కలుస్తారు. జీరో కింద తర లించిన దిగుబడులు ఒక సంచికి రూ.5 నుంచి రూ.10 వరకు వసూలు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.



ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు అమ్మకానికి తెచ్చిన వేరుశనగ దిగుబడులు

మోసాలను అరికట్టేదెలా?

ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో సెక్రటరీ అసి స్టెంట్ సెక్రటరీ, ఆరుగురు సూపర్‌వైజర్లు, ఒక అసిస్టెం ట్ మార్కెట్ సూపర్‌వైజర్, ఇద్దరు జూనియర్ మార్కెట్ సూపర్‌వైజర్లు, ఇద్దరు అప్పర్ డివిజనల్ క్లర్క్స్ (యూడీసీ), ఇద్దరు అటెండర్లు, మొత్తం మీద 15 మం ది రెగ్యులర్ ఉద్యోగులు ఉన్నారు. వీరంతా యార్డు కార్యాలయం నుంచి ఒక్క అడుగు బయటపెట్టిన పాపాన పోలేదని కొంతమంది ఏజెంట్లు ఆరోపిస్తు న్నారు. ప్రతిరోజు సూపర్‌వైజర్‌లు, అసిస్టెంట్ సెక్ర టరీలు ఉదయం పూట, సాయంత్రం కాటా వేసే సమ యంలో కలియతిరగాలి. ఇలా యార్డు అంతా తిరిగితే మోసాలను గుర్తించి అరికట్టే అవకాశం ఉంటుంది. గతంలో యార్డు అధికారులు కమీషన్ ఏజెంట్ల దుకాణా లకు వెళ్లి సరుకు క్రయవిక్రయాల రికార్డులను తనిఖీ చేసేవారు. ప్రస్తుతం ఎలాంటి తనిఖీలు చేపట్టడం లేదు.

వేమన్‌లకు ఇక్కడ...అక్కడా లాభమే

జీరోలో వెళ్లిన సంచులకు వ్యాపారితోనూ, కమీషన్ ఏజెంట్‌తోనూ వేమన్‌లు లాభం పొందుతున్నారు. ముందుగానే ఏజెంట్ దుకాణంలో ఎన్ని సంచులు జీరోలో వెళ్తాయో తెలుసుకొని ఏజెంట్, వ్యాపారస్తు డితో ఒక సంచికి రూ.1.80 తీసుకుంటారు. అలాగే ఒక్కొక్క లాట్‌కు ఏజెంట్‌తో రూ.10 చొప్పున అదనం గా వసూలు చేస్తున్నట్లు తెలిసింది. అది కూడా వెంటనే తీసుకొని చేతులు దులుపుకుంటున్నారని సమాచారం. అదే బిల్లులో వెళ్తే నిబంధనల ప్రకారం ఏజెంట్ వద్ద రూ.1.80 చొప్పున తీసుకుని వారానికి ఒకసారి 40 మంది వేమన్‌లు పంచుకుంటారు.

జీరోతో వ్యాపారికి ఎంత లాభం

వేరుశనగకాయలు జీరోలో వెళ్తే వ్యాపారికి క్వింటాల్‌కు రూ.60 మిగులుతుంది. ఉదాహరణకు సంచికి 35 కేజీ ల చొప్పున నింపితే మూడు సంచులకు 105 కేజీలకు మొత్తం రూ.7,350 బిల్లు (వేరుశనగ ధర క్వింటా రూ.7 వేలు) అవుతుంది. ఇందుకు యార్డుకు రూ.73 సెస్ చెల్లించాలి. అలాగాకుండా జీరో పద్ధతిలో గేటు వద్ద సెక్యూరిటీ గార్డుకు రూ.5 నుంచి రూ.10, వేమన్‌కు రూ.2 కలుపుకుని రూ.12 ఖర్చు అవుతుంది. వ్యాపారికి రూ.60తో పాటు జీఎస్టీ కూడా మిగిలిపోతుంది.

పట్టుబడితే కఠిన చర్యలు



యార్డులో జీరో వ్యాపారంపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాను. అలా జరుగుతున్నట్లు కనిపించడం లేదు. ఎవరైనా అలా చేస్తున్నారని తెలియజేస్తే, సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచి వ్యాపారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ ఆదాయా నికి గండి పడితే సహించేది లేదు. జీరోలో దిగు బడులను తరలిస్తూ పట్టుబడితే వ్యాపారులు, కమీషన్ ఏజెంట్ల లైసెన్సు రద్దు చేస్తాం.

– రామ్మోహన్‌రెడ్డి, యార్డు సెక్రటరీ

ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలు

- ఆదోని ఎన్నికల అధికారి, సబ్‌కలెక్టర్ శివనారాయణశర్మ

ఆదోనిరూరల్: స్వార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియ మావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని ఆదోని ఎన్నికల అధికారి, సబ్‌కలెక్టర్ శివనారా యణశర్మ పేర్కొన్నారు. మంగళవారం ఆదోని సబ్‌కలెక్టర్ చాంబర్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్ట అమలుపై అధికా రులు తీసుకుంటున్న చర్యలపై సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదోని నియోజకవర్గంలో 256 పోలింగ్ కేం ద్రాలు ఉండగా, 26 మంది రూట్ ఆఫీసర్లు, సెక్టోరల్ ఆఫీసర్లు, నలుగురు నోడల్ ఆఫీసర్లను నియమించినట్లు చెప్పారు. నియోజకవర్గంలో 2,57,229 మంది ఓటర్లు ఉన్నారన్నారు. పురు షులు – 1,27,798 మంది, మహిళలు – 1,29,682 మంది, థర్డ్ జెండర్ ఓటర్లు 49 మంది ఉన్నారని వివరించారు. అర్బన్‌లో నోడల్ ఆఫీసర్స్‌గా మున్సిపల్ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్, రూరల్‌లో ఎంపీడీఓ, ఈఓపీఆర్డీలను నియమించినట్లు చెప్పారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ (ఎం సీసీ) పటిష్ఠంగా అమలు చేస్తున్నామని, ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా సంబంధిత అధికారు లను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. సీ–వి జిల్ యాప్‌నకు ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తు న్నాయని, మరింత బలోపేతం చేసి యాప్ నుం చి వచ్చే ఫిర్యాదులను 100 నిమిషాల్లో పరిష్కరిం చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎంసీసీ, ఎఫ్ఎస్‌టీ టీమ్‌లు పర్యటిస్తున్నాయన్నారు. ఎస్ ఎస్టీ, ఎఫ్ఎస్టీ టీమ్‌లు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రవర్తన నియమావళిపై వం ద శాతం దృష్టి సారించి చర్యలు తీసుకుంటున్నా యని, అన్ని గ్రామ పంచాయతీలు, సచివా లయాలు, ప్రభుత్వ కార్యాలయాలలో రాజకీయ పార్టీలకు చెందిన బ్యానర్లు, పోస్టర్లు, స్టిక్కర్లు, ఫొటోలు, క్యాలెండర్లు, జెండాలు, బస్టాండ్, రైల్వేస్టేషన్‌లలో, రోడ్డుకు ఇరువైపులా, ముఖ్య కూడలి ప్రాంతాల్లోని అన్ని హోర్డింగ్‌లను అధికా రులు, సంబంధిత ఏఆర్‌ఓలు, ఎంపీడీఓలతో మాట్లాడి తొలగించినట్లు చెప్పారు. ఎన్నికల కోడ్ మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరిం చాలని కోరారు. ఏమైనా సందేహాలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎన్నికల ఖర్చులపై రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన అంశా లపై ఎన్నికల వ్యయ అంచనా అధికారులతో కలిసి సబ్‌కలెక్టర్ నివృత్తి చేశారు. అసెంబ్లీ ఎన్ని కల్లో పోటీ చేసే అభ్యర్థికి రూ.40 లక్షల వరకు ఖర్చు చేయవచ్చన్నారు. అభ్యర్థుల ఖర్చుపై ఆడిటింగ్, మానిటరింగ్ జరుగుతుందన్నారు. తహసీల్దార్ హసీనాసుల్తానా, మున్సిపల్ కమిష నర్ రామచంద్రరెడ్డి, ఎన్నికల డీటీ రామేశ్వర రెడ్డి, ఎంపీడీఓ విజయ్‌శేఖర్‌రావు, డీఎల్‌పీఓ కార్యాలయ పరిపాలనాధికారి వీరభద్రప్ప, రాజ కీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ శివనారాయణశర్మ

హోరాహోరీగా సెపక్‌తక్రా పోటీలు



సెపక్‌తక్రాలో తలపడుతున్న క్రీడాకారులు

ఆదోనిసెంట్రల్: ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశా లలో జరుగుతున్న ఆలిండియా అంతర్ విశ్వవిద్యా లయాల సెపక్‌తక్రా పోటీలు మూడో రోజు మంగళ వారం హోరాహోరీగా జరిగాయి. పోటీలకు ముఖ్య అతిథిగా కళాశాల కరెస్పాండెంట్ దైవాదీనంరెడ్డి హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకుని అభినం దనలు తెలిపారు. కళాశాల యాజమాన్యం, సభ్యులు ప్రశాంత్‌గాంధీ, సురేష్, ఎర్రిస్వామి, కం బిరెడ్డి, రాయలసీమ విశ్వవిద్యాలయం ఫిజికల్ డైరె క్టర్లు శివకిషోర్, మతయ్యా, కళ్యాణ్‌కుమార్, చంద్ర శేఖర్ పర్యవేక్షించారు. క్వడ్రెట్ ఈవెంట్‌లో (నలు గురు సభ్యులతో ఆడేది) 15 మ్యాచ్‌లు జరుగగా, ఇందులో ఉత్కల్ యూనివర్సిటీ మీద గోండ్వానా యూనివర్సిటీ, మౌలానా ఆజాద్ జోధ్‌పూర్ యూని వర్సిటీపై ఉస్మానియా యూనివర్సిటీ విజయం సాధించాయి. శ్రీ కుష్షల్‌దాస్ యూనివర్సిటీ, హను మాన్‌ఘర్‌పై ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ విజయం సాధించింది. తెలంగాణ యూనివర్సిటీ నిజామాబాద్‌పై ఏపీజే అబ్దుల్‌కలాం యూనివర్సిటీ విజయం సాధించగా, మాధవ్ యూనివర్సిటీ పెం డ్వారాపై కువెంపు యూనివర్సిటీ శివమొగ్గ గెలు పొందింది. కొచ్చిన్ యూనివర్సిటీపై ఆచార్య నాగా ర్జున విశ్వవిద్యాలయం విజయం సాధించింది. విజయం సాధించిన జట్లు తదుపరి రౌండ్‌కు అర్హత సాధించాయి. రేగు ఈవెంట్ (ముగ్గురు ఆడతారు) నాకౌట్ మ్యాచ్‌లో మొదటి స్థానం పంజాబ్ యూని వర్సిటీ– ఛండీగర్, రెండో స్థానం పంజాబ్ యూనివర్సిటీ–పటియాలా, మూడో స్థానం యూనివర్సిటీ ఆఫ్ క్యాలికట్, రాయలసీమ యూని వర్సిటీ సంయుక్త విజేతలుగా నిలిచారు. విజేత జట్లను నిర్వాహకులు అభినందించారు.

బార్ అసోసియేషన్ ఎన్నికల నిర్వహణకు చర్యలు



మాట్లాడుతున్న సీనియర్ న్యాయవాదులు

ఆదోనిరూరల్: ఆదోని బార్ అసోసియేషన్‌కు ఎన్నికల నగారా మోగింది. మంగళవారం స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన సాధా రణ సర్వసభ్య సమావేశంలో పలువురు సీనియర్ న్యాయవాదులు మాట్లాడారు. ప్రజాస్వామ్య పద్ధ తిలో ఎన్నికలు నిర్వహించాల్సిందేనని వారు చెప్పారు. అంతకుముందు వార్షిక సంవత్సరంలో చేసిన అభివృద్ధి పనులపై నివేదిక చదివి వినిపిం చారు. అనంతరం పూర్వ అధ్యక్షుడు వై.ఆర్.మల్లికా ర్జున, సుందర్‌సింగ్ అధ్యక్షుడిగా ఉండేందుకు మద్దతు తెలిపారు. మరో సీనియర్ న్యాయవాది దేశాయ్ ఇప్పుడున్న కార్యవర్గ సభ్యులు కొనసాగేం దుకు అవకాశం కల్పించాలని కోరారు. సీనియర్ న్యాయవాది ఖాసీం ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్ని కలు నిర్వహించాలని కోరడంతో కొద్దిసేపు గందర గోళం నెలకొంది. దీంతో బార్ అసోసియేషన్ నాయకులు ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫి కేషన్ విడుదల చేస్తామని ప్రెసిడెంట్ అనితాభాయి తెలిపారు. సీనియర్ న్యాయవాదులు మన్సూర్ అహ్మద్, విశ్వనాథ్‌రెడ్డి, బషీర్‌అహ్మద్, నాగేం ద్రయ్య, విరూపాక్షిరెడ్డి, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

కమనీయం.. మంగమాంబ రథోత్సవం

ఆలూరు రూరల్: మండలంలోని కరిడిగుడ్డం గ్రామంలో కొలువైన అవధూత మంగమాంగ రథో త్సవం మంగళవారం సాయంత్రం కమనీయంగా సాగింది. ఉదయం నుంచి భక్తులు భారీఎత్తున తర లివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం 6.30 గంటలకు అశేష భక్తజనం నడుమ రథాన్ని ఎదురు బసవన్న గుడి వరకు లాగారు. కరిడిగుడ్డం గ్రామ భక్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు భారీ ఎత్తున తరలివ చ్చారు. భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్న ప్రసాదాలు పంచిపెట్టారు. రథోత్సవం సంద ర్భంగా ఎస్ఐ ఓబులేసు ఆధ్వర్యంలో పోలీసులు గట్టిబందోబస్తు నిర్వహించారు.

కమ్మరచేడు మంగమ్మవ్వ రథోత్సవం

కమ్మరచేడు గ్రామంలో కొలువైన మంగమ్మవ్వ రథో త్సవం మంగళవారం కనుల పండువగా సాగింది. రథోత్సవం సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల భక్తులతో పాటు ఆదోని, ఆలూరు మండలాల నుం చి భక్తులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆల యాన్ని సందర్శించిన భక్తులకు అన్నప్రసాదాలు పంచిపెట్టారు.



కరిడిగుడ్డంలో మంగమాంబ రథోత్సవం

నిబంధనలు పాటించాలి

ఆదోనిటౌన్: సార్వత్రిక ఎన్నికల కోడ్ దృష్ట్యా పట్ట ణంలో వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన బ్యానర్లు, ఫ్లెక్సీలు, గోడలపై రాతలు వంటి వాటిని తొలగించడం జరిగిందని ఆదోని మున్సిపల్ సిటీ ప్లానర్ శ్రీనివాసనాయక్ తెలిపారు. పట్టణంలో వాడవాడలా సిబ్బందితో కలిసి తిరుగుతూ ఎక్కడ జెండాలు కనిపించినా వాటిని తొలగిస్తున్నామ న్నారు. మంగళవారం వరకు దాదాపు 90 శాతంకు పైగానే బోర్డులు, ఫ్లెక్సీలను తొలగించడం జరిగిం దన్నారు. ఒకటి, రెండు రోజుల్లో మున్సిపాలిటీలో వంద శాతం బ్యానర్లు, ఫ్లెక్సీలు వంటి వాటిని తొల గిస్తామన్నారు. ఎన్నికల నియమ, నిబంధనలను తూ.చ. తప్పకుండా అన్ని రాజకీయ పార్టీల శ్రేణు లు పాటించాలన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

బాలుడికి డెంగీ నిర్ధారణ

దేవనకొండ: మండలంలోని కప్పట్రాళ్ల గ్రామంలో ఆరేళ్ల బాలుడికి డెంగీ నిర్ధారణ అయినట్లు మలే రియా సబ్‌యూనిట్ అధికారి సాయిబాబా తెలి పారు. ఈ మేరకు మంగళవారం గ్రామంలో దోమల నివారణ మందును పిచికారీ చేయించి, బాలుడి ఇంటి పరిసరాలు శుభ్రం చేయించారు. ఇం టి లోపల దోమల నివారణకు మందును పిచికారీ చేయించినట్లు చెప్పారు. ప్రజలకు దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల గురించి అవగాహన కల్పిం చారు. దోమకాటుకు గురికాకుండా ఇంటి పరిసరా లను ప్రజలు శుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచుకోరాదన్నారు. రాత్రి వేళల్లో దోమ తెరలను వాడాలన్నారు. సూపర్‌వైజర్ రంగస్వామి, ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్‌ఎంలు, పం చాయతీ కార్యదర్శి, ఆశావర్కర్లు ఉన్నారు.



దోమల నివారణ మందు పిచికారీ చేస్తున్న దృశ్యం

ఆధార్ సీడింగ్ తప్పనిసరి

తుగ్గలి: నేషనల్స్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌నకు 2019 నుంచి ఎంపికైన విద్యార్థులు ప్రస్తుతం 9, 10, 11, 12, తరగతులు చదువుతూ నేషనల్ స్కాలర్‌ షిప్ పోర్టల్‌లో నమోదు లేదా రెన్యూవల్ చేసుకున్న ప్రతి విద్యార్థి తమ బ్యాంకు అకౌంట్‌కు ఆధార్ సీడిం గ్ చేయించుకోవాలని ఎంఈఓ–2 రామవెంకటేశ్వర్లు తెలిపారు. ఆధార్ సీడింగ్ లేకపోతే సదరు విద్యార్థి ఉపకార వేతనం వారి బ్యాంకు ఖాతాలో జమకా దన్నారు. విద్యార్థి తమ మెరిట్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు పాసుబుక్‌తో సంబంధిత బ్యాంకుకు వెళ్లి ఆధార్ సీడింగ్ చేయించుకోవాలన్నారు. న్యూఢి ల్లీలోని విద్యా మంత్రిత్వశాఖ వారు నేరుగా విద్యార్థి ఆధార్‌కు సీడ్ అయిన బ్యాంకు ఖాతాలో నగదు రహిత లావాదేవీల ద్వారా ఉపకార వేతనాన్ని జమ చేస్తారన్నారు. ఆధార్ సీడింగ్ కాకపోతే ఉపకార వేతనం జమచేయరని, స్టేటస్ కేవలం విద్యార్థి లాగి న్‌లో మాత్రమే తెలుస్తుందన్నారు.

మహిమాన్వితుడు హుచ్చు వీరప్ప స్వామి

ఆలూరు రూరల్: కొలిచే వారికి కొంగు బంగారమైన శ్రీ హుచ్చు వీరప్పతాత, మరకట్టు గ్రామంలో కొలు వైన చలువప్ప తాతల రథోత్సవం గురువారం అం గరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సంద ర్భంగా మండలంలోని పెద్దహోతూరు గ్రామంలో రథాన్ని ముస్తాబు చేస్తున్నారు. ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో అలంకరించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఉదయం గణపతి పూజ, సర్వ దేవతా మండలి పూజ తదితర పూజలు నిర్వహించి సాయంత్రం భక్తుల నడుమ రథోత్సవం లాగనున్నారు. 22వ తేదీన మహానివే దన, మహామంగళ హారతి, 23న ఉదయం గణపతి పూజ, సర్వ దేవతా మండల పూజ హుచ్చు వీరప్ప తాతకు పంచామృతాభిషేకం, సుదర్శన హోమం నిర్వహించి సాయంత్రం రథోత్సవం నిర్వహిస్తారు. అనంతరం చలువప్ప తాత ఉత్సవమూర్తిని ఊరే గించి గ్రామోత్సవం నిర్వహించి మరకట్టు గ్రామం చేరుతారని ఆలయ అర్చకులు చంద్రమౌళి స్వామి తెలిపారు. రథోత్సవం తిలకించేందుకు ఆంధ్ర, కర్ణా టక, తెలంగాణ, మహారాష్ట్ర నుంచి భక్తులు వేలా దిగా తరలిరానున్నారు. రథోత్సవం సందర్భంగా ఆలూరు నుంచి ఉచితంగా ఆటో ప్రయాణ సౌకర్యం కల్పించనున్నారు.



హుచ్చు వీరప్ప తాత మూలవిరాట్

తుంగభద్ర జలాలతో అభిషేకం

పెద్దహూతూరు గ్రామంలో కొలువైన హుచ్చు వీరప్ప తాత భక్తులు ప్రతి ఏడాది పెద్దహోతూరు నుంచి హంపి క్షేత్రానికి వెళ్లి తుంగభద్ర నుంచి గంగాజలం తీసుకొచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకం చేయనున్నారు. ఈ సంప్రదాయాన్ని ప్రస్తుతం కొన సాగిస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

మాతాశిశు సంరక్షణే ధ్యేయం

నందవరం: అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బం ది మాతా శిశు సంరక్షణే ధ్యేయంగా పనిచేయాలని సీడీపీఓ సఫరున్నిసా బేగం సూచించారు. మంగ ళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేం ద్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లకు చిన్నారుల పెరుగుదలపై శిక్షణ కార్య క్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ.. పుట్టిన శిశువు నుంచి రెండేళ్ల వరకు చిన్నారుల పెరుగుదలపై పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే గర్భిణులు, బాలింతలకు, చిన్నారులకు టీకాలు తప్పనిసరిగా వేయించాల న్నారు. ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పిం చి పర్యవేక్షించాలన్నారు. పౌష్టికాహారం లోపంపై వచ్చే సమస్యలను వివరించాలన్నారు. పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకునేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశా వర్క ర్లకు పోషణ్ పక్వాడాపై ప్రతిజ్ఞ నిర్వహించారు. హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాసులు, ఐసీడీఎస్ సూపర్ వైజర్ సుచరిత పాల్గొన్నారు.

డ్రైనేజీ, కల్వర్టుల నిర్మాణం

కౌతాళం: మండల పరిధిలో ని బాపురం గ్రామంలో ము మ్మరంగా అభివృద్ధి పను లు చేపట్టినట్లు సర్పంచ్ శిల్ప, ఎంపీటీసీ సౌభాగ్య మ్మ తెలిపారు. ప్రధానమైన డ్రైనేజీని రూ.10 లక్షలతో పూర్తి చేసినట్లు చెప్పారు. ఎస్సీ కాలనీ నుంచి చిన్న వంక వరకు డ్రైనేజీ నిర్మా ణంతో పాటు కల్వర్టుల నిర్మాణాలను కూడా పూర్తి చేశామన్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడు తూ.. గడప గడపకు మన ప్రభుత్వం నిధులు సచి వాలయానికి రూ.40 లక్షల చొప్పున మంజూరు చేయడంతో గ్రామంలో డ్రైనేజీలు, కల్వర్టుల నిర్మా ణంతో పాటు సిమెంటు రోడ్డు పనుల్ని ప్రారంభిం చామన్నారు. గ్రామ ఇన్‌చార్జ్ గురునాథ్ రెడ్డి, నాయ కులు జైపాల్ పాల్గొన్నారు.



బాపురంలో చిన్నవంక వరకు నిర్మించిన డ్రైనేజీ



కల్వర్టుకు క్యూరింగ్ చేస్తున్న దృశ్యం

క్షయ వ్యాధిని నివారిద్దాం

ఆదోనిటౌన్: క్షయవ్యాధిని నివారిద్దామని, అందుకు ప్రతిఒక్కరూ తమవంతు సహకారం అందించాలని డాక్టర్ వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో 'క్షయవ్యాధి నివారణ – తీసుకోవాల్సిన పౌష్టికా హారం'పై సదస్సును ఎంపీహెచ్ఎస్ బాబురాజు అధ్యక్షతన నిర్వహించారు. డాక్టర్లు వినోద్‌కుమార్, గాయత్రి మాట్లాడారు. టీబీ వ్యాధి లక్షణాలున్న వారు, వ్యాధితో పాటు బాధపడుతున్న రోగులు, ఏరియా ఆస్పత్రిలో అడ్మిట్ అయ్యి పరీక్షలు చేయిం చుకుని త్వరితగతిన జబ్బును నయం చేసుకోవచ్చ న్నారు. బాధితులకు ఉచితంగా ఖరీదైన మందులు, వైద్యం అందించడం జరుగుతుందన్నారు. క్షయవ్యా ధిగ్రస్తులు కచ్చితంగా ఆరు నెలలపాటు ప్రభుత్వం సరఫరా చేసే మందులను వాడాలన్నారు. పౌష్టికా హారం, వ్యాయామం, పొగతాగడం వంటి అలవా ట్లను మానుకోవాలన్నారు. డాక్టర్లు అలీఫాదర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ వినోద్‌కుమార్

అందరికీ 'ఉపాధి' కల్పించండి

ఎమ్మిగనూరురూరల్: పనులు కావాలని అడిగిన కూలీలందరికీ ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించాలని డ్వామా పీడీ అమర్‌నాథ్‌రెడ్డి ఆదేశిం చారు. ఆయన మంగళవారం మండల పరిధిలోని బనవాసి గ్రామంలో జరిగుతున్న ఉపాధి పనులను, నర్సరీలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. వేసవితో ఉపాధి పనులకు వచ్చే కూలీల సంఖ్య పెరగవచ్చునని చెప్పారు. కూలీలు ఉదయమే పను లకు వచ్చి తర్వగా ముగించుకుని ఇళ్లకు వెళ్లాల న్నారు. ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా ఉన్న ఊర్లోనే పనులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు మొక్కలు, పండ్ల తోటల పెంపకంపై దృష్టి సారించాలన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



బనవాసిలో ఉపాధి పనులను పరిశీలిస్తున్న డ్వామా పీడీ అమర్‌నాథ్‌రెడ్డి